www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
సోమవారం 05, ఆగస్టు 2024
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :155 | పేజీలు : 04 | వెల : 05

రాష్ట్రంలో ఉప ఎన్నికలు తథ్యం

- పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు తప్పదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఢిల్లీలో పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో చర్చలు

04

ఇదేమి శ్రీనివాసా..?!

వ్యవసాయ శాఖలో అధికారుల బదిలీలకు శ్రీకారం

- పరకాలలో ఓ అధికారి దర్జాగా ఫర్టిలైజర్స్ షాపుల నుంచి వసూళ్లు
- షాపును బట్టి ముందుగానే అమౌంట్ ఫిక్స్
- ఇవ్వకపోతే షాపులో తనిఖీ తప్పదని ఓనర్లకు సంకేతం
- అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న వసూళ్ల బాగోతం
- ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లోనూ ఇదే పరిస్థితి
- చర్చనీయాంశమైన కొందరు వ్యవసాయ అధికారుల తీరు

బదిలీపై వెళ్లనున్న అధికారుల్లో కొందరు వసూళ్ల దందా

హనుమకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం పుచ్చుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ సునీతను, మరో వ్యక్తిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్ ఏసీబీ వలలో చిక్కడం సంచలనం కలిగించింది. ఇదింకా స్థానికులు మరిచిపోక ముందే ఇక్కడ వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఓ అధికారి వసూళ్లకు తెర లేపడం చర్చనీయాంశమైంది. మరో కొద్ది రోజుల్లో బదిలీపై వెళ్లనున్నందున తాను విధులు నిర్వహిస్తున్న కార్యక్షేత్రం పరిధిలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల నుంచి ఆయన డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. తాను బదిలీపై వెళ్లనున్నానని, కొంత డబ్బు ఇవ్వాలని ముందుగా షాపుల యజమానులకు సమాచారం ఇస్తూ స్పందించని షాపుల ఓనర్లకు తనిఖీ పేరుతో ఏదో ఒక లొసుగును గుర్తించి కేసు నమోదు చేయడం తప్పదనే సంకేతాన్ని పంపుతున్నారు. ఇంకేముంది.. వెళ్లిపోయే వాడితో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఫర్టిలైజర్స్ షాపుల ఓనర్లు సదరు అధికారి ఫిక్స్ చేసిన అమౌంట్ ను సమర్పించుకుంటున్నారు. ఇలా ఒక్కో షాపు నుంచి ఈయన గారికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు అందుతున్నట్లు తెలిసింది. దీంతో కొద్ది రోజుల నుంచి ఇతని వసూళ్ల బాగోతం పరకాలలో హాట్ టాపిక్ గా మారింది. మరో కొద్ది రోజుల్లో బదిలీ కానున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇతర మండలాల్లో గల వ్యవసాయ అధికారుల్లో కూడా కొందరు ఇలాగే వసూళ్ల బాట పట్టినట్లు ఇప్పుడు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది.

– అక్షర దర్బార్, పరకాల

02

వైద్యుల తీరుపై మంత్రి అసహనం

- ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ
- ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడి
- ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని ఆదేశాలు

02

దేశం విడిచిపారిపోయిన షేక్ హసీనా

బంగ్లాదేశ్ ప్రధాని రాజీనామా

04

కేసీఆర్‌కు నోటీసులు

- హరీశ్‌రావుతోపాటు మొత్తం 8 మందికి ..
- జారీచేసిన భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కోర్టు
- మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారంలో కీలక పరిణామం
- సెప్టెంబర్ 5న హాజరుకావాలన్న న్యాయస్థానం

04

కూకట్‌పల్లిలో తీవ్ర విషాదం

భవనంపై నుంచి పడి హెడ్ కానిస్టేబుల్ మృతి

04

సాగర్ గేట్లు ఓపెన్



పది గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్న అధికారులు

04

ఇదేమి శ్రీనివాసా..?!

- వ్యవసాయ శాఖలో అధికారుల బదిలీలకు శ్రీకారం
- బదిలీపై వెళ్లనున్న అధికారుల్లో కొందరు వసూళ్ల దందా
- పరకాలలో ఓ అధికారి దర్జాగా ఫర్టిలైజర్స్ షాపుల నుంచి వసూళ్లు
- షాపును బట్టి ముందుగానే అమౌంట్ ఫిక్స్
- ఇవ్వకపోతే షాపులో తనిఖీ తప్పదని ఓనర్లకు సంకేతం
- అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న వసూళ్ల బాగోతం
- ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లోనూ ఇదే పరిస్థితి
- చర్చనీయాంశమైన కొందరు వ్యవసాయ అధికారుల తీరు

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం పుచ్చుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ సునీతను, మరో వ్యక్తిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్ ఏసీబీ వలలో చిక్కడం సంచలనం కలిగించింది. ఇదింకా స్థానికులు మరిచిపోక ముందే ఇక్కడ వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఓ అధికారి వసూళ్లకు తెర లేపడం చర్చనీయాంశమైంది. మరో కొద్ది రోజుల్లో బదిలీపై వెళ్లనున్నందున తాను విధులు నిర్వహిస్తున్న కార్యక్షేత్రం పరిధిలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల నుంచి ఆయన డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. తాను బదిలీపై వెళ్లనున్నానని, కొంత డబ్బు ఇవ్వాలని ముందుగా షాపుల యజమానులకు సమాచారం ఇస్తూ స్పందించని షాపుల ఓనర్లకు తనిఖీ పేరుతో ఏదో ఒక లొసుగును గుర్తించి కేసు నమోదు చేయడం తప్పదనే సంకేతాన్ని పంపుతున్నారు. ఇంకేముంది.. వెళ్లిపోయే వాడితో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఫర్టిలైజర్స్ షాపుల ఓనర్లు సదరు అధికారి ఫిక్స్ చేసిన అమౌంట్ ను సమర్పించుకుంటున్నారు. ఇలా ఒక్కో షాపు నుంచి ఈయన గారికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు అందుతున్నట్లు తెలిసింది. దీంతో కొద్ది రోజుల నుంచి ఇతని వసూళ్ల బాగోతం పరకాలలో హాట్ టాపిక్ గా మారింది. మరో కొద్ది రోజుల్లో బదిలీ కానున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇతర మండలాల్లో గల వ్యవసాయ అధికారుల్లో కూడా కొందరు ఇలాగే వసూళ్ల బాట పట్టినట్లు ఇప్పుడు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది.

ఐదేళ్ల నుంచి విధులు

వ్యవసాయ శాఖలో కొన్నేళ్ల నుంచి బదిలీలు లేకపోవడం వల్ల పలు మండలాల్లో అధికారులు సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పరకాలలో ఓ అధికారి ఐదేళ్ల నుంచి ఇక్కడ పనిచేస్తున్నారు. ఈయన రెండు మండలాల్లో విధులు నిర్వహిస్తున్నారు. పరకాల పట్టణం, గ్రామాల్లో కలిపి రెండు మండలాల్లో మొత్తం వందకు పైగా ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్ట్ సైడ్స్, సీడ్స్ షాపులు ఉన్నట్లు తెలిసింది. లైసెన్సు రెన్యూవల్ నుంచి మొదలుకొని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల అమ్మకం వరకు ఆయనే ఈ షాపుల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్నారు. ఈ క్రమంలో తనిఖీ జరిపి ఆయా దుకాణంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నిలువలు, స్టాక్ రిజిస్టర్లతో పాటు ఎమ్మార్పీ, ప్రభుత్వ నిబంధనలు అమలు అవుతున్నాయా లేదా అనేది కూడా పరిశీలిస్తున్నారు. చివరకు దుకాణం వద్ద బోర్డుపై స్టాక్, రేట్లు యజమానులు డిస్ప్లే చేస్తున్నారా లేదా అనేదీ పర్యవేక్షిస్తున్నారు. పరిశీలనలో తన దృష్టికి వచ్చిన లోపాలను దుకాణాల యజమానులకు చెప్పి కేసులకు దూరంగా అవగాహనతో ఆయన పనిచేస్తున్నట్లు సమాచారం. ఫలితంగా ఏటా అవగాహన ప్రకారం ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాప్ ల ఓనర్లు ఆమ్యామ్యాలను సమర్పించుకుంటున్నట్లు వినికిడి.

బదిలీ దరిమిలా

ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అధికారుల బదిలీకి కసరత్తు జరుగుతుంది. వ్యవసాయ విస్తరణ అధికారు(ఏఈవో)ల బదిలీల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏఈఓల బదిలీ ప్రక్రియ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారు(ఎంఏవో)లు, ఏడీఏలు, ఇతర ఉన్నతాధికారుల బదిలీలు జరగనున్నాయి. కొద్దిరోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తికానుందని సమాచారం. దీంతో వ్యవసాయ శాఖ అధికారుల్లో ఎవరెవరికి స్థానచలనం కలగనుందనేది ఇప్పటికే తేలిపోయింది. వెరసి బదిలీ జాబితాలో ఉన్న అధికారులు ప్రస్తుతం పని చేస్తున్న క్షేత్రం పరిధిలో సాధ్యమైనంత వరకు షాపుల నుంచి డబ్బు వసూలు చేసుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలో పరకాలలో పనిచేస్తున్న అధికారి కొద్ది రోజుల నుంచి తన పరిధిలోని ఫర్టిలైజర్స్ షాపల ఓనర్లకు సమాచారం పంపుతున్నారు. తాను బదిలీపై వెళ్లిపోనున్నానని, తలా కొంత డబ్బు ఇవ్వాలని చెప్తున్నట్లు తెలిసింది. అమ్మకాలను దృష్టిలో పెట్టుకొని షాప్ కో రేటు ఫిక్స్ చేసి రూ.10వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేయడం మొదలుపెట్టినట్లు సమాచారం. తన ప్రతిపాదనకు షాపుల యజమానులు స్పందించనట్లు కనబడితే వారి షాపుల్లో తనిఖీ జరిపి లోపాలను ప్రస్తావిస్తూ కేసు నమోదు చేస్తానని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అధికారి కావాలనుకుంటే ఏదో ఒక లోపాన్ని పట్టుకొని కేసు నమోదు చేసే అవకాశం ఉన్నందున తలనొప్పి ఎందుకని షాపుల ఓనర్లు ఆయన అడిగిన అమౌంటు సమర్పించుకోవడానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే కొందరు ముడుపులను సమర్పించుకోగా, మరి కొందరు ఆయన అడిగిన డబ్బు ఇవ్వడానికి సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఇలా వంద షాపుల నుంచి వసూలు చేయాలని ఆయన లక్ష్యంగా పెట్టుకోవడం స్థానికంగా చర్చనీయమైంది. ఏసీబీ అధికారులు లంచగొండులను పట్టుకోవడానికి దూకుడు పెంచిన తరుణంలో కొందరిలో మార్పు రావడంలేదనే చర్చ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ ఇండస్ట్రీలో నడుస్తుంది. పరకాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు ఇలాగే తల పట్టుకుంటున్నట్లు సమాచారం.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

వైద్యుల తీరుపై మంత్రి అసహనం

- ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ
- ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడి
- ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని ఆదేశాలు

అక్షర దర్బార్, వరంగల్: ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. వరంగల్ లోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, పేషంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై ఏమైనా ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాంటప్పుడే వాటిని సులభంగా పరిష్కరించవచ్చునని మంత్రి అన్నారు. ఫార్మసీ స్టాక్ గదిలో ఔషధ వివరాలు పరిశీలించిన మంత్రి ప్రభుత్వం ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులను అందిస్తున్నదని, కాబట్టి ఎక్కడైనా సమన్వయ లోపం వల్ల మందులు సరైన సమయానికి పేషెంట్లకు అందుతున్నాయా లేవా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఔశదం ఈ ఔషధీ ప్రకారం పేషంట్లకు అందజేయాలని అన్నారు.

- అసహనం

మంత్రి తనిఖీ సమయంలో ఆస్పత్రిలో డాక్టర్, ఇద్దరు సిబ్బంది లేకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన మంత్రి డ్యూటీ టైంలో విధుల్లో లేని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు. అనంతరం వైద్యుల, సిబ్బంది హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండన్స్ ను మంత్రి పరిశీలించారు. పేషెంట్లు ఇబ్బంది పడకుండా వైద్యులు డ్యూటీ సమయంలో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రి మొదటి అంతస్తు పరిశీలించి, ఖాళీగా ఉంచకుండా రోగులకు వైద్య సేవలు అందించుటకు వినియోగించాలని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని, వారానికోసారి కలెక్టర్ కంప్లైంట్ బాక్స్ లో అందిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలని మంత్రి తెలిపారు. రోగులకు అందించే వంటి గదిలో సక్రమంగా వంటి చేయడం లేదని గమనించిన మంత్రి ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ కు అప్పజెప్పాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని అధికారులను సూచించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

అక్షర దర్బార్,తొర్రూరు : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని డాక్టర్ శృతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ శృతి హాజరై మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రు పాలు పట్టించాలని, గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.

13వ వార్డులో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ పాల్గొని మాట్లాడుతూ పుట్టిన పిల్లలకి వెంటనే తల్లి పాలు తాగించడం వలన వివిధ పోషకాలు అందుతాయని, పిల్లలు ఆరోగ్యంగా ఉండి ఎదుగుతారని అన్నారు.

పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : తల్లి పాలతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా

అమ్మాపురంలో మాట్లాడుతున్న డాక్టర్ శృతి

ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉండడమే గాకుండా రోగ నిరోదక శక్తి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ ప్రశాంతి, టీచర్లు నారగాని అనిత, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

పొంచిఉన్న ముప్పు

- విద్యుత్ వైర్లను చుట్టేస్తున్న చెట్ల తీగలు
- సిమెంట్ పెచ్చులూడిన స్తంభాలు
- షార్ట్ సర్క్యూట్ తో పేలుతున్న ట్రాన్స్ ఫార్మర్లు
- కాలిపోతున్న విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు
- భయాందోళనలో స్థానికులు
- పట్టించుకోని విద్యుత్ అధికారులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు

స్తంభం చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకున్న దృశ్యం

అక్షర దర్బార్,రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. గ్రామంలో విద్యుత్ స్తంభాలకు, ట్రాన్స్ ఫార్మర్లకు కలపు తీగలు, పిచ్చి మొక్కలు అల్లుకు పోయి విద్యుత్ తీగలపై తాటి కొమ్మలు పడి అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. విద్యుత్ స్తంభాలకు సిమెంట్ తేలిపోయి ఐరన్ రాడ్లు బయటకి కనిపించే తల ఉన్న వాటిని మాత్రం పట్టించు కునే నాధుడే కరువయ్యాడు.ఈ మధ్యనే గ్రామంలో ఎస్సీ కాలనీలో హై ఓల్టేజ్ విద్యుత్ తో షార్ట్ సర్క్యూట్ అయ్యి ట్రాన్స్ ఫార్మర్లు పేలి చాలామంది ఇళ్లలోని ఫ్రిడ్జ్ లు, కూలర్ లు, టీవీ లు పేలిపోయి ఇద్దరు వ్యక్తులకు విద్యుత్ షాక్ కొట్టి తృటిలో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. దీంతో మండల అధికారులు ఉదయాన్నే హుటాహుటిన గ్రామానికి వచ్చి హడావుడి చేసి వెళ్లిపో యారు. ఇప్పటికి ఏ అధికారి కూడా గ్రామం వైపు కన్నెత్తి చూడలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాస్త గాలివాన వచ్చినా, చినుకు పడినా బెంబేలెత్తి పోతు న్నామని విద్యుత్ అధికారులు మాత్రం మా గోస పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని విద్యుత్ లైన్ల కు మర మ్మత్తులు చేపట్టాలని స్తంభాలపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెట్లపొదల్లోకి దూసుకెళ్లిన ఆర్యభట్ట స్కూల్ బస్సు

- తప్పిన పెను ప్రమాదం
- స్వల్ప గాయాలతో బయటపడ్డ చిన్నారులు
- మద్యం మత్తులో డ్రైవర్
- కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రమాదానికి గురైన స్కూల్ బస్సు

అక్షర దర్బార్, తొర్రూరు: మద్యం మత్తులో డ్రైవర్ పాఠశాల బస్సును నడపడంతో అదుపు తప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఘటన సోమవారం చోటుచేసు కుంది. స్థానికుల వివరాల ప్రకారం.. తొర్రూరు పట్ట ణంలోని ఆర్యభట్ట హైస్కూల్ కు చెందిన బస్సు చీక టాయపాలెం గ్రామంలోని విద్యార్థులను తీసుకువ చ్చేందుకు ఉదయం ఏడు గంటలకు వెళ్ళింది. ఈ క్రమంలో విద్యార్థులను ఎక్కించుకొని ఉదయం 7.30 గంటలకు చెర్లపాలెం వెళుతుండగా మార్గం మధ్యలో బస్సు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి చెట్టును ఢీకొంది. గమనించిన స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సులోని విద్యార్థులను క్షేమంగా బయటకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో చిన్నారు లకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిం దని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదానికి కార ణమైన బస్సును ఆర్టీఏ అధికారులు సీజ్ చేశారు

ప్రగతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

నూతన కమిటీ ఏకగ్రీవం..

అక్షర దర్బార్, కాప్రా/జవహర్ నగర్: కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని ప్రగతి నగర్ కాలనీలో ఆదివారం కాలనీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తుందని తెలిపారు. అధ్యక్షుడిగా చిన్నం బాలనరసింహా, ఉపాధ్యక్షులు ఆనందాస్ ప్రకాష్, జనరల్ సెక్రెటరీ ఖాతా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బీరకాయల లక్ష్మీభాయ్, ఆర్గనై జర్ కార్యదర్శి నాగసముద్రం కుమారస్వామి, కోశాధికారి చుక్క యాదయ్య, సభ్యులుగా కదారి గణేష్, వాలి శివప్రసాద్, మాతంగి జోజి కుమార్, ఎం వీరభద్రరావు, టి శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, యు.పుణ్య వతి లుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



పేదలకు వరం కల్యాణ లక్ష్మి

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

అక్షర దర్బార్, కేసముద్రం : కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరం లాంటివని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాల యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 149 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో రవి కుమార్, ఏవో భూక్య వెంకన్న పాల్గొన్నారు.

బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన మండల కార్యవర్గ సభ్యులు కనుకుల రాంబాబు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ హాజరై రాంబాబుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, బండారు వెంకన్న, కదిరే సురేందర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట అక్షర దర్బార్ : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలో ని 22వ డివిజన్లో ప్రారంభించారు. మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్య క్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు అదనపు ఉపాధ్యాయుల నియామిం చాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా, ఉన్నతాధికారులతో మాట్లాడి నియామకం చేయిస్తానని హామీ ఇచ్చారు. అంగన్ వాడీ కేంద్రానికి ప్రహరీ, టాయిలెట్ సౌకర్యం చేయి స్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎల కంటి విజయ్ కుమార్, బత్తిని రాజేందర్, ములుకల వినోద, పెండెం లక్ష్మి, ఒర్సు అంజలి, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు వార్డ్ ఇంచార్జ్ జవాన్ మైసి దేవేందర్ ఆర్పీలు కక్కర్ల దేవమని, మోడం అనిత పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి

మెడికల్ కళాశాల ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి కావాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ లో మెడికల్ కాలేజీ నిర్మాణం పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ ను ఆదేశించారు. ఈనెల 9, 10 తేదీల్లో మంత్రులు ప్రారంభించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, సూపరింటెండెంట్ కిషన్, డీసీహెచ్ ఓ డాక్టర్ గోపాల్, డాక్టర్లు పాల్గొన్నారు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మొక్కలు నాటండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని మహాదేవ పూర్ డీఎల్పీఓ వీరభద్రం అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని ఆయా గ్రామాల్లో గ్రామసభలు, అవగాహన ర్యాలీలు, శ్రమదానం కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు అధికా రులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత పాటిం చాలని అన్నారు.

వైద్యం వికటించి బాలుడు మృతి

అక్షర దర్బార్, కేసముద్రం : వైద్యం వికటించి బాలుడు మృ తి చెందిన ఘట న మండలంలో సోమవారం చోటు చేసు కుంది. సర్వాపురం తండాకు చెం దిన బానోత్ నవీన్ ఆశ్విని దంపతుల కుమారుడు రాజేష్ (14) రెండు రో జుల క్రితం జ్వరం, కామెర్లతో బాధపడుతున్నాడని బయ్యారం మండలంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తిసుకెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు ఇంజక్షన్ వేసి మందులను ఇచ్చాడని తెలిపారు. ఈ క్రమంలో తిరి గి కేసముద్రం వస్తున్న క్రమంలో మార్గమధ్యలో బాలుడు మృతి చెందినట్లు పే ర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రాష్ట్రంలో ఉప ఎన్నికలు తథ్యం

- పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు తప్పదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఢిల్లీలో పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో చర్చలు

ఢిల్లీ, అక్షరదర్బార్ : తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణుల సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపులపైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈమేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ సోమవారం పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ కు నోటీసులు

- హరీష్‌రావుతోపాటు మొత్తం 8 మందికి ..
- జారీచేసిన భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కోర్టు
- మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారంలో కీలక పరిణామం
- సెప్టెంబర్ 5న హాజరుకావాలన్న న్యాయస్థానం

అక్షరదర్బార్, భూపాలపల్లి : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కోర్టు నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించగా.. బీఆర్ఎస్‌పై అధికార పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు విషయంలో ఏకంగా లక్ష కోట్ల అవినీతి జరిగిందని.. డిజైన్‌తోపాటు నిర్మాణం, నిర్వాహణల్లో లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ జరిగిందంటూ దుమ్మెత్తి పోసిన విషయం తెలిసింది. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల బృందం కూడా ఇలాంటి నివేదికనే ఇవ్వడం గమనార్హం. దీంతో.. ప్రభుత్వం ఈ డ్యామేజీ వ్యవహారంపై జ్యుడీషియల్ కమిటీ వేసి విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఓవైపు జ్యుడీషియల్ కమిటీ విచారణ జరుగుతుండగా.. కేసీఆర్‌కు న్యాయస్థానం నుంచి నోటీసులు జారీచేయడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ వ్యవహారంలో భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా మొత్తం 8 మందికి నోటీసులు జారీచేసింది. నాగవెల్లి రాజలింగమూర్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు.. సెప్టెంబరు 5న విచారణ జరపనున్నట్లు పేర్కొంది. విచారణకు రావాల్సిందిగా 8 మందికి నోటీసులు జారీచేయడం బీఆర్ఎస్‌లో కలకలంరేపుతోంది.

బంగ్లాదేశ్ ప్రధాని రాజీనామా

దేశం విడిచిపారిపోయిన షేక్ హసీనా

అక్షర దర్బార్, ఢాకా: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు సంబంధించి ఆ దేశంలో హింస చోటుచేసుకుంది. ఆదివారం జరిగిన ఘర్షణల్లో 100 మందికి పైగా మృతి చెందారు. ఇప్పటి వరకు జరిగిన ఘర్షణల్లో 300 మంది చనిపోయారు. దీంతో ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఈక్రమంలో ముందు జాగ్రత్త చర్యగా ఢాకాలోని తన ప్యాలెస్‌ను వీడిన ప్రధాని షేక్ హసీనా సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లారు. ఆందోళనలు ఉధృతం కావడంతో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆదేశ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ధృవీకరించారు. ఇదిలా ఉండగా, షేక్ హసీనా హెలికాప్టర్‌లో ఢాకా నుంచి భారత్‌కు వస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. షేక్ హసీనా, ఆమె సోదరి సురక్షిత ప్రాంతానికి వెళ్లడానికి ఢాకా అధికార భవన్ నుంచి బయలుదేరారని మీడియాలో వార్తలు వచ్చాయి. కాగా, షేక్ హసీనా రాజీనామా నేపథ్యంలో దేశ బాధ్యతలను తన చేతుల్లోకి తీసుకున్నట్టూ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ ప్రకటించారు. ఈ సందర్భంగా, హింసకు ముగింపు పలకాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో శాంతిభద్రతల నిర్వహణ బాధ్యత సైన్యానిదేనని స్పష్టంచేశారు.

అసెండ్ ఐటీఐలో మూడో విడత అడ్మిషన్లు..

కళాశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండ ఆరెపల్లిలోని అసెండ్ ఐటీఐ కళాశాలలో మూడో విడత అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల కరస్పాండెంట్ జాగిలం రాజ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈనెల 12వ తేదీలోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తమ ఐటీఐ నందు ఎలక్ట్రీషియన్, డ్రాట్స్మెన్ సివిల్, హెల్త్ శానిటరీ ఇన్స్పెక్టర్, స్మార్ట్‌ఫోన్ టెక్నీషియన్ ట్రేడ్స్ ఉన్నాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలకి ఈ ట్రేడ్స్ ప్రాథమిక విద్యా అర్హతగా తీసుకుంటారని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్ లో తగిన శిక్షణ ఇస్తుందన్నారు. స్వదేశంలో, విదేశాల్లో ఉద్యోగాలు సాధించే విధంగా టామ్‌కామ్ సహకారం అందిస్తుందని తెలియజేశారు. బస్ పాస్, రైల్వే పాస్ సౌకర్యంతోపాటు, ఐటీఐ పూర్తి చేసిన వెంటనే అప్రెంటిషిప్, జాబ్ ప్లేస్‌మెంట్స్ కల్పించనున్నట్లు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి పేద విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. శిక్షణ కోసం https://iti.telangana.gov.in/ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 6281536060, 8096118874, 9182821574 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

కూకట్ పల్లిలో విషాదం

భవనంపై నుంచి పడి హెడ్ కానిస్టేబుల్ మృతి

హైదరాబాద్, అక్షరదర్బార్: ఓ ఇన్‌స్పెక్టర్ బర్త్ డే పార్టీకి వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ ప్రమాదవశాత్తు మూడు అంతస్తుల భవనం పైనుంచి పడి ప్రాణాలు కోల్పోయిన ఘటన హైదరాబాద్ కూకట్‌పల్లి పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాచకొండ కమిషనరేట్ కంట్రోల్ రూమ్‌లో సీఐగా పనిచేస్తోన్న శేఖర్ కూకట్‌పల్లిలోని హెచ్ఎంటీలో నివాసం ఉంటున్నారు. ఆదివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా జరిగిన వేడుకకు హెడ్ కానిస్టేబుల్ దేవిడ్ సహా 30 మంది స్నేహితులు వెళ్లారు. ఆదివారంరాత్రి పార్టీ సందర్భంగా డిన్నర్ చేస్తున్న సమయంలో దేవిడ్ ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి కింద పడిపోయారు. దీంతో తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సాగర్ గేట్లు ఓపెన్

పది గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్న అధికారులు

నల్లగొండ, అక్షరదర్బార్ : కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుండటంతో నాగార్జునసాగర్ రిజర్వాయర్ నిండుకుండలా మారింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా ఇన్ ఫ్లో రావడంతో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దీంతో సాగర్ ప్రాజెక్టు 10 గేట్లను అధికారులు ఎత్తారు. ఈరోజు ఉదయం ప్రాజెక్ట్ వద్దకు చేరుకున్న కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 13, 14 గేట్లను ఎత్తివేశారు. ఈ రెండు గేట్లను దాదాపు ఐదు అడుగుల మేర ఎత్తేవేసి నీటిని విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి 5 నుంచి 10 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే వరద ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సాయంత్రానికి మరో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ ఇన్ ఫ్లో 2, 79,000 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 30, 000 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590.00 అడుగులకు గాను ప్రస్తుత నీటి మట్టం 580 అడుగులకు చేరుకుంది. అలాగే సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 280 టీఎంసీలుగా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. దీంతో సాగర్ డ్యాం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది.